భారతదేశం - U.N.O- ప్రపంచసమస్యలు

1 మార్కు ప్రశ్నలు

1. **''అలీన విధానం'' అంటే ఏమిటి?**

జ. అటు అమెరికా కూటమిలోను, ఇటు రష్యా కూటమి లోను చేరకుండా తటస్థంగా ఉంటూ సమస్యల్ని పరిష్కరించే విధానం.

2. **భారతదేశ విదేశాంగ విధాన మూల సూత్రాలు ఏమిటి?**

జ. 1. వలసవాదాన్ని ప్రతిఘటించడం
2. అన్ని దేశాల సమానత్వాన్ని గుర్తించడం.
3. శాంతియత చర్చల ద్వారా అంతర్జాతీయ వివాదాలని పరిష్కారించడం.

3. CTBT **ని విస్తరించండి.**

జ. Comprehensive Test Ban Treaty (సమగ్ర అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం)

4. **మూడో ప్రపంచం అంటే ఏమిటి?**

జ. ఇటీవలే స్వాతంత్ర్యం పొంది అభివృద్ధి చెందుతూ ఉన్న ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని పెక్కు దేశాలని మూడో ప్రపంచం అంటారు.

5 U.N.C.T.A.D **ను విస్తరించండి.**

జ. United Nations Conference on Trade and Development (ఐక్యరాజ్య సమితి వాణిజ్యాభివృద్ధి సమావేశం)

6. I.B.R.D **ను విస్తరించండి**

జ. International Bank for Reconstruction and Development. (ప్రపంచ బ్యాంకు)

7. **వీటో అధికారం అంటే ఏమిటి?**

జ. భద్రతా మండల్లోని శాస్వత సభ్యత్వం ఉన్న 5 అగ్రరాజ్యాలు ప్రతిపాదించిన అంశాన్ని, శాస్వత సభ్యత్వం కలిగి ఉన్న ఏ ఒక్క దేశం అంగీకరించకపోయినా ఆ అంశం ఆమోదం పొందదు. ప్రతిపాదించిన అంశానికి మెజరిటీ సభ్యుల మద్దతున్నా అది ఆమోదం పొందకుండా చేసే అధికారాన్నే వీటో అధికారం అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. U.N.O **ప్రధాన అంగాలేవి?**

జ. ఐక్యరాజ్య సమితి ప్రధాన అంగాలు 6.
1. సాధారణ సభ

2. భద్రతా మండలి.
3. ఆర్థిక, సాంఘీక మండలి
4. ధర్మకర్తత్వమండలి
5. అంతర్జాతీయ న్యాయస్థానం
6. సచివాలయం.

2. అలీన విధానం అంటే ఏమిటి?

జ. 1. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడ్డ ప్రచ్ఛన్న యుద్ధంకారణ ంగా ప్రపంచం రెండు ధ్రువాలుగా ఏర్పడిన సమయంలో అటు కమ్యూనిస్టులతోను, ఇటు కమ్యూనిస్టేతర కూటమితోను సంబంధాలు పెట్టుకోకుండా తటస్థవిధానాన్ని అవలంబించడాన్ని అలీన విధానం అంటారు.

2. వివిధ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలని, సహకారాలని పెంపొందించడమే అలీన విధాన ప్రధాన లక్ష్యం.

3. ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు ఏమిటి?

జ. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 1945 సం॥ అక్టోబర్ 24న U.N.O. ఆవిర్భవించింది.

U.N.O లక్ష్యాలు

1. యుద్ధాల ఫలితంగా కలిగే విపత్తుల నుంచి రాబోయే తరాలను రక్షించడం.
2. మానవుల ప్రాథమిక హక్కులపై విశ్వాసాన్ని పున:ప్రకటించడం, వ్యక్తుల గౌరవాన్ని ఇనుమడింపజేయడం.
3. అంతర్జాతీయ న్యాయ సూత్రాలని అన్వయించే సమన్వాయానికి పాటుపడడం.
4. సమాజాభివృద్ధికి, అత్యుత్తమ జీవన ప్రమాణాలని సాధించేందుకు కృషి చేయడం.

4. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల్ని సూచించండి?

జ. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు

1. అన్నిపరిశ్రమలు తమ వ్యర్థ పదార్థాలని సురక్షిత శాస్త్రీయ పద్ధతుల ద్వారా నాశనం చేసుకోవాలి.
2. అవసరమైతే పర్యావరణాన్ని కలుషితం చేసే పరిశ్రమల్ని మూసివేయాలి.
3. రసాయనిక ఎరువులకు బదులుగా జీవసంబంధ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి.
4. అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటి ప్రకృతి వైపరీత్యాల్ని నిరోధించి పర్యావరణంలో ఆక్సిజన్ శాతాన్ని పునరుద్ధరించాలి.
5. స్కూటర్లు, ఆటోలు, కార్లు మొదలైన యంత్ర వాహనాలకు బదులుగా దగ్గర ప్రాంతాలకు

వెళ్లేందుకు సైకిళ్ళను ఉపయోగించాలి.

4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశం అలీన విధానం ఎందుకు ఎంపిక చేసుకుందో వివరించండి?

(లేదా)

భారతదేశం విదేశాంగవిధానం గురించి రాయండి.

జ. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడ్డ ప్రచ్ఛన్న యుద్ధం కారణంగా రెండు ధ్రువాలుగా ప్రపంచం విడిపోయింది. ఒకటి కమ్యూనిస్ట్ కూటమి, రెండోది కమ్యూనిసేతర కూటమి.

1. ఈ రెండు కూటములతో సంబంధాలు పెట్టుకోకుండా తటస్థ విధానాన్ని అవలంబించడాన్ని అలీన విధానం అంటారు.
2. దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను, సహకారాన్ని పెంపొందించడమే అలీన విధాన ప్రధాన లక్ష్యం.

భారతదేశం అలీన విధానాన్ని ఎంపిక చేసుకోడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి.

1. భారతీయుల సామ్యవాదాన్ని ఇష్టపడలేదు. అందువల్ల కమ్యూనిస్ట్ కూటమిలో చేరలేదు.
2. భారతదేశం వాణిజ్యంకోసం, విదేశాల సాయంకోసం పాశ్చాత్యా దేశాలపై ఆధారపడి ఉంది.

ఆ రెండు కారణాలతో పాటు మూడో కారణం ఉంది. భారత దేశం ఏ కూటమిలో చేరినా రెండో కూటమికి కంటగింపుగా ఉండేది.

4. అందువల్ల భారతదేశం తన రక్షణ కోసమై అధిక వ్యయాన్ని వెచ్చించాల్సి వచ్చేది. కాబట్టి ఏ కూటమిలోను భారతదేశం చేరలేదు. భారతదేశ విధానాన్ని కమ్యూనిస్టు దేశాలు, పాశ్చాత్యదేశాలు ప్రశంసించి ఆర్థిక సహాయం అందించాయి.

2. ఐక్యరాజ్యసమితిలో భారతదేశ పాత్రను చర్చించండి.

జ. 1. ఐక్యరాజ్య సమితి వ్యవస్థాపక దేశాల్లో భారతదేశం ఒకటి.

2. ఐక్యరాజ్య సమితి ప్రకటన పత్రంలో పొందుపరచిన సూత్రాలకు భారతదేశం తన పూర్తి నిబద్ధతను ప్రకటించి వాటి అమలుకు హృదయపూర్వక సహకారాన్ని అందించింది.
3. ఐక్యరాజ్య సమితి వేదికపై నుంచి జాతివివక్షతను, సైనిక కూటముల మధ్య శత్రుత్వాన్ని వ్యతిరేకించింది.
4. ప్రపంచ వ్యాప్తంగా నియోగించిన U.N.O శాంతి పరిరక్షణ దళాల్లో భారతదేశం ఉత్సాహంగా పాల్గొంది.
5. 1991 – 92 సం॥ మధ్యకాలంలో భారతదేశం భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశంగా వ్యవహరించింది.

6. ఐక్యరాజ్య సమితి అణ్వస్త్ర నిషేధ కమీషన్లో భారతదేశం కీలక పాత్ర పోషిస్తోంది.
7. అంతర్జాతీయ కార్మిక మండలిలో భారతదేశం శాశ్వత సభ్యత్వం కలిగి ఉంది.
8. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమానికి (UNDP) సహకరిస్తుంది.

3. పర్యావరణ కాలుష్యం, సమతుల్యతాక్షీణత వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు తెలుపండి.

జ. మానవాళి అస్థిత్వాన్ని, అభివృద్ధిని, పరిసరాలని ప్రభావితం చేసే అన్ని అంశాలను పర్యావరణం అంటారు. పర్యావరణం కాలుష్యం, సమతౌల్యత క్షీరాతవల్ల ఏర్పడే సమస్యలు.

1. గాలి, నీరు, నేల విపరీతంగా కలుషితమై, మానవ జీవితాలకే ప్రమాదం సంభవిస్తోంది.
2. నిర్దాక్షిణ్యంగా అడవుల్ని నరకివేయడం వల్ల జీవావరణం సమతాల్యాన్ని కోల్పోతోంది.
3. యంత్రచోదిత వాహనాల నుంచి కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బాన్‌లు పరిమితికి మించి వెలువడుతున్నాయి. క్లోరోఫ్లోరోకార్బన్లు వెలువడటం వల్ల అతినీలలోహిత రేడియో ధార్మిక కిరణాలను వీలినం చేసుకొనే ఓజోన్‌పొరకు విఘాతం ఏర్పడుతోంది.
4. అణుపరీక్షల వల్ల ఉత్పన్నమయ్యే రేడియో ధార్మికత, అణుకర్మాగాల్లో దీర్ఘకాలం నిల్వఉంచిన వ్యర్థ పదార్థాల వల్ల మానవ ఆరోగ్యానికి హాని కలుగుతుంది.
5. పరిమితికి మించి రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతోంది.
6. సారవంతమైన నేలలు పునరావృత శక్తిని కోల్పోతున్నాయి.
7. పర్యావరణ సమతౌల్యం నష్టపోతే వరదలు, మృత్తికా క్రమక్షయం, నదుల్లో పూడిక, చివరికి కరువులు సంభవిస్తాయి.
8. పారిశ్రామిక దేశాల్లో పెద్ద ఎత్తున వెలువడే గ్రీన్‌హౌస్ వాయువులు పర్యావరణానికి తీవ్రనష్టం కల్గిస్తున్నాయి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. భారతదేశ విదేశాంగ విధాన రూపశిల్పి

ఎ) గాంధీ బి) నెహ్రూ సి) అంబేద్కర్ డి) రాజేంద్రప్రసాద్

2. 1983 కామన్ వెల్త్ శిఖరాగ్ర సమావేశం జరిగిన ప్రదేశం

ఎ) ఢిల్లీ బి) పారిస్ సి) లండన్ డి) టోక్యో

3. బంగ్లాదేశ్ ఏర్పడిన సం॥

ఎ) 1962 బి) 1985 సి) 1971 డి) 1990

4. సార్క్ ఏర్పడిన సం॥

ఎ) 1978 బి) 1985 సి) 1989 డి) 1992

5. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిన తేదీ

ఎ) 1946 Oct- 24 బి) 1945 Oct- 24 సి) 1944 Oct- 24 డి) 1942 Oct- 24

6. **ఐక్యరాజ్య సమితి కార్యాలయం ఎక్కడ ఉంది.**

ఎ) శాన్‌ఫ్రాన్సిస్కో బి) దిహేగ్ సి) జెనీవా డి) న్యూయార్క్

7. **అంతర్జాతీయ న్యాయస్థానం ఉన్న ప్రదేశం**

ఎ) నెదర్లాండ్ బి) స్విట్జర్లాండ్ సి) ఫ్రాన్సు డి) ఇండియా

8. **అంతర్జాతీయ న్యాయస్థానంలోని న్యాయమూర్తుల పదవీ కాలం**

ఎ) 5 సం॥ బి) 6 సం॥ సి) 10 సం॥ డి) 9 సం॥

9. **ప్రస్తుత U.N.O ప్రధాన కార్యదర్శి**

ఎ) బాన్ కీ మూన్ బి) యుధాంట్ సి) కోపి అన్నన్ డి) రోనాల్డ్‌రీగన్

10. **సార్క్ మొదటి సమావేశం జరిగిన స్థలం**

ఎ) న్యూఢిల్లీ బి) కొలంబో సి) ఢాకా డి) ఖాట్మండు

11. **భారతదేశం శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్నది.**

ఎ) W.H.O బి) F.A.O సి) యునెస్కో డి) I.L.O

12. **వీటో అధికారం ఉన్న ఐక్యరాజ్యసమితి అంగం**

ఎ) ధర్మకర్తృత్వమండలి బి) సాధారణ సభ సి) భద్రతామండలి డి) సచివాలయం

13. **కామన్ వెల్త్‌లో సభ్య దేశాల సంఖ్య**

ఎ) 50 బి) 54 సి) 60 డి) 66

14. **యునెస్కో ప్రధాన కార్యాలయం ఉన్న ప్రదేశం**

ఎ) న్యూఢిల్లీ బి) జెనీవా సి) లండన్ డి) పారిస్

15. **తృతీయకూటమిగా ఏర్పడ్డ దేశాలు**

ఎ) స్వాపో దేశాలు బి) ఐరోపా దేశాలు

సి) అలీన దేశాలు డి) మధ్య ఆసియా దేశాలు

జవాబులు

1. బి 2.ఎ 3.సి 4.బి 5.బి 6. డి 7. ఎ 8.డి 9.ఎ 10.సి 11.డి 12.సి 13. బి 14.డి 15.సి

ఖాళీలను పూరించండి

1. భారతదేశ విదేశాంగ విధానం .....
2. ఇఖీఆఖీ అనగా .....
3. బ్రిటీషువారు పరిపాలించిన వలసరాజ్యాల కూటమి .....

5. ఐక్యరాజ్య సమితి ప్రకటన పత్రం రూపొందించిన నగరం .....
6. U.N.O లో ప్రస్తుత సభ్యదేశాల సంఖ్య .....
7. ప్రపంచలోని అడవుల వైశాల్యంలో భారతదేశంలోని అడవుల శాతం .....
8. ప్రపంచ మానవుల హక్కులదినంలో అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన దినం .....
9. NPT అనగా .....
10. భారత్ – చైనాల మధ్య యుద్ధం జరిగిన సం॥ .....
11. U.N.O.లోని భద్రతా మండలిలోని శాశ్వత సభ్యదేశాల సంఖ్య .....
12. ..ల్లీ బ్రాంట్ కమీషన్ నివేదిక వెలువడిన సం॥ .....
13. ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభ శాతం% .....
14. బాండుంగ్ సమావేశం జరిగిన సం॥ .....
15. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రతిపాదించడిన సమావేశం ..... నగరంలో జరిగింది.
16. మొట్ట మొదటిసారిగా భారత్‌లో అణుపరిక్షలు జరిపిన సం॥ .....
17. అంతర్జాతీయ న్యాయస్థానం గల పట్టరాం ....
18. మానవాళి అస్తిత్వాన్ని, పరిసరాలను ప్రభావితం చేసే అన్ని అంశాలను ..... అంటారు.

జవాబులు

1. అలీన విధానం 2. కాంప్రహెన్సివ్ టెస్ట్ బాన్ ట్రీటీ 3. కామన్ వెల్త్ 4. మెక్ మోహన్ రేఖ
5. శాన్ ప్రాన్సిస్కో 6. 193 7. 1% 8. 1948 Dec- 10 9. నాన్ ప్రాలిఫిరేషన్ ట్రీటీ
10.1962 11. 5 12. 1980 13. 17% 14. 1955 15.అల్జీర్స్ 16. 1974 (ప్రోఖ్రాన్)
17. దిహేగ్ (నెదర్లాండ్స్) 18. పర్యావరణం

జతపరచండి

I

1.	1983 కామన్ వెల్త్ సమావేశం	( )	ఎ. కామన్‌వెల్త్
2.	బంగ్లాదేశ్ ఆవిర్భావం	( )	బి. నెగ్రాం/1954
3.	పంచశీల ఒప్పందం	( )	సి. 1974
4.	బ్రిటీష్ పాలనలో వలసరాజ్యాల కూటమి	( )	డి. ఢిల్లీ
5.	భారత్ అరీబపరిక్ష	( )	ఇ. 1971

II

1.	భారత్ చైనా యుద్ధం	( )	ఎ. 1945
2.	బాండంగ్ సదస్సు	( )	బి. 1956
3.	U.N.O. స్థాపన	( )	సి. 1973
4.	సూయాజ్ కాలువ వివాదం	( )	డి. 1962
5.	అల్జీర్స్ సమావేశం	( )	ఇ. 1955

III

1.	U.N.O ప్రభుత్వకార్యాలయం	( )	ఎ. పారిస్
2.	అంతర్జాతీయ న్యాయస్థానం	( )	బి. ఘునా
3.	F.A.O	( )	సి. దిహేగ్
4.	యునెస్కో	( )	డి. రోమ్
5.	కోఫీ అన్నన్	( )	ఇ. న్యూయార్క్

IV

1.	విశ్వమానవ హక్కుల ప్రకటన	( )	ఎ. ఇండోనేషియా
2.	విల్లా బ్రాంట్ కమిషన్	( )	బి. 1948
3.	వీటో అధికారం	( )	సి. 1980
4.	సార్క్‌స్థాపన సం॥	( )	డి. భద్రత మండలి
5.	బాండూంగ్	( )	ఇ. 1985

జవాబులు

I

1. డి 2.ఇ 3.బి 4.ఎ 5.సి

II

1. డి 2.ఇ 3.ఎ 4.బి 5.సి

III

1. ఇ 2.సి 3.డి 4.ఎ 5.బి

IV

1. బి 2.సి 3.డి 4.ఇ 5.ఎ